క్లుప్తంగా

ప్రతిభా పరీక్షకు స్పందన



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

హిందూపురం టౌన్: పట్టణంలోని చిన్మయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షకు విశేష స్పందన లభించింది. శుక్రవారం స్థానిక సువర్ణభారతి జూనియర్ కళాశాల, పూల కుంటలో ఉన్న కళాశాలలో పదో తరగతిలో 500పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 250 మంది విద్యార్థులు హాజరైనట్లు ట్రస్ట్ అధ్యక్షుడు వెంకట్ తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఇంటర్ విద్యను అందిస్తామన్నారు. అలాగే శనివారం మిగిలిన విద్యార్థులకు ఉదయం 9 నుంచి 12 వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7416054685 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

సమన్వయకర్తకు నాయకుల కృతజ్ఞతలు



సమన్వయకర్త దీపికకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

చిలమత్తూరు: వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల్లో పదవులు పొందిన వారు హిందూపురంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపికను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. చిలమత్తూరు మండలం, లేపాక్షి, హిందూపురం టౌన్, రూరల్ మండలంధిలో పదవులు పొందిన నేతలు, పార్టీ శ్రేణులు గురువారం ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో ప్రచార విభాగం అధ్యక్షుడు శబరీష్‌రెడ్డి, మైనారిటీ విభాగం అధ్యక్షుడు అబ్దుల్ సలాం, గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు కోడిపల్లి రమేష్‌రెడ్డి, వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు రహంతుల్లా, డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు డా.అమీర్‌ఖాన్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, వలంటీర్ విభాగం అధ్యక్షుడు ఎంసీ నవీద్, చేనేత కార్మికుల విభాగం అధ్యక్షుడు ఆర్ బాలాజీ, బీసీ సెల్ మానెంపల్లి రామాంజనేయులు, బూత్ కమిటీ అధ్యక్షుడు హనూఖ్, సోసియల్ మీడియా అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు కులశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయండి



వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

సోమందేపల్లి: రైతులతో వడ్డీ మాత్రమే కట్టించుకొని రుణాలు రెన్యువల్ చేయాలని కెనరా బ్యాంకు మేనేజర్ గంగాధర్‌కు సీపీఐ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందించారు. సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ పంట రుణాలు రెన్యూవల్‌కు సంబంధించి అసలు, వడ్డీ కట్టాలని డిమాండ్ చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో దళారులు ఎక్కువ వడ్డీ రైతుల నుంచి వసూలు చేస్తున్నారని, కేవలం వడ్డీ కట్టించుకొని రెన్యూవల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రమేష్, బాలస్వామి, రాజ్‌గోపాల్, చాంద్ బాషా, శీలానారాయణ స్వామి, శ్రీకాంత్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

అగళి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా క్షయ, కుష్ఠు నియంత్రణ అధికారి (డీఎల్ఏటీఓ) తిప్పయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, వైద్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డీపీఎంఓ వెంకటరమణ, రెడ్డి, కుమార్ రెడ్డి, డాక్టర్ శివానంద, గాయత్రి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

డీలర్‌పై చర్యలు తీసుకోండి



డీటీకి వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నేతలు, లబ్ధిదారులు

చిలమత్తూరు: మండలంలోని హుస్సేన్‌పురం గ్రామ రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని లబబ్ధిదారులతో కలసి సీపీఎం నాయకులు శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ జగన్నాథ్‌కు వినతిప్రతం అందించారు. రేషన్ డీలర్ తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నాడని లబబ్ధిదారులు వాపోయారు. షాపులో కందిబేడలు, చక్కెర వంటి వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నాడని దాదిరెడ్డిపల్లి గ్రామస్తులు వీడియో తీసి బట్టబయలు చేశారని, వెంటనే డీలర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నేత ప్రవీణ్‌కుమార్, రామచంద్ర, సుధాకర్, నరసింహ, అశ్వర్థరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో నూతనోత్తేజం



చిలమత్తూరు: వైఎస్సార్‌సీపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలకు ఉపక్రమించింది. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం పట్టణ, మండల కమిటీలు ఏర్పాటు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ క్రమంలో నియోజకవర్గంలోని హిందూపురం పట్టణం, రూరల్ మండలం, చిలమత్తూరు, లేపాక్షి, పెనుకొండ నియోజకవర్గంలోని పెనుకొండ పట్టణ, రూరల్, సోమందేపల్లి, పరిగి మండలాలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ కమిటీలపేర్లు వెలువడ్డాయి. ఆయా మండలాల్లో నియమితులైన కమిటీ సభ్యులకు పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ సమయన్వయకర్త ఉషశ్రీ చరణ్, హిందూపురం సమన్వయకర్త టీఎన్ దీపిక అభినందనలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ఉంటూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కష్టపడాలని వారు సూచించారు.

హిందూపురం మున్సిపాలిటీ కమిటీ

వైస్ ప్రెసిడెంట్లుగా చిరంజీవి, ఫైరోజ్, ప్రధాన కార్యదర్శులుగా జంషీర్, బండిరాము, షబ్బీర్, వెంకటేష్, కార్యదర్శులుగా అనిల్, అదిల్, ముస్తు, మనోజ్ గౌడ్, చంద్ర కొట్నూర్, మెంబర్లుగా సుమన్, సురేష్, ఇనయత్, నారాయణప్ప, ఎన్. అంజి, నాయుడు, షేక్ బాబ్జాన్, ఎస్. కుమార్, వాల్మీకి అశోక్, ఇమ్రాన్ భాషా, ఇస్సాక్, గోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, రవి, ఎ.అనిల్‌కుమార్, దాదు, సాయి కిరణ్, ఈషన్‌ఖాన్, జగదీష్, చిన్నా, ఇర్ఫాన్, యాషిర్, బిస్మిల్లా, గోవిందరెడ్డి, డి. హరి, మీసాల శివ, నరసింహారెడ్డి, బాలాజి, అన్వర్ భాషా, షేక్ దాదు, వైఎస్ నరసింహులు, శంకర, రియాజ్, హిదయత్, షేక్ ఇర్ఫాన్, ఇలియాజ్, ముంజీరా భాను, నారాయప్ప, శివ, సత్తి.

హిందూపురం రూరల్ మండల కమిటీ

వైస్ ప్రెసిడెంట్లుగా జి. సుబ్బిరెడ్డి, రంగయ్య, ప్రధాన కార్యదర్శులుగా నాగభూషణరెడ్డి, హెచ్‌ఎన్ బాలకృష్ణ, దాదాపీర్, యక్షప్ప, కార్యదర్శులుగా మధుసూదన్‌రెడ్డి, కె. శ్రీనివాసు, కె. రవి, ఎస్‌జీ రాజు, ఆదెప్ప, మెంబర్లుగా నంజిరెడ్డి, కె. బాబుల్లి, బాలాజీ, వేణుగోపాల్ యాదవ్, ఆదినారాయణ, ఎస్ జగన్నాథ్‌రెడ్డి, అమరలింగారెడ్డి, రాజారెడ్డి, ప్యార్ జాన్, ఆదెప్ప, లక్ష్మీపతి, బి.జి రామాంజప్ప, సిద్దారెడ్డి, రామకృష్ణప్ప, పరమేష్‌రెడ్డి, ఎమ్. వేణుగోపాల్, ఆర్. అంజినరెడ్డి, కుమారప్ప.

చిలమత్తూరు మండల కమిటీ

వైస్ ప్రెసిడెంట్లుగా చిన్నప్ప, అమరనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా లక్ష్మిరెడ్డి, గంగాధర్, ఈశ్వర్, నారాయణస్వామి, కోశాధికారిగా బి.నరసింహప్ప, కార్యదర్శులుగా శంకర్‌రెడ్డి, రామిరెడ్డి, అశోక్,నాగభూషణరెడ్డి, వసీమ్, తస్సీర్, స్పోక్స్ పర్సన్లుగా తిప్పన్న, వెంకటప్ప, మెంబర్లుగా వెంకటరమణ, కుమార్, భాస్కర్‌రెడ్డి, ఎం,బాబ్జాన్,సురేష్ నాయక్, రమేష్, వక్కల ముస్తఫా, కె.ఎస్. నరేంద్రరెడ్డి, గజేంద్రరెడ్డి.

లేపాక్షి మండల కమిటీ

వైస్ ప్రెసిడెంట్లుగా రవీంద్రరెడ్డి, రామాంజినప్ప, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, పాపన్న, జె, నరస, కార్యదర్శులుగా సమ్జుల్లా, నరసింహప్ప, మంజునాథ్, మద్దిలేటి, ఎం, మంజునాథ్, కోశాధికారిగా జి. మాధవరెడ్డి, స్పోక్స్ పర్సన్లుగా కె. మల్లన్న, బషీర్, మెంబర్లుగా మదన్‌మోహన్, నరసింహమూర్తి, నరేష్, అరవింద్, వి. మంజు, రవికుమార్, బి. నరేష్, వెంకటేష్, బోయ బాలు, సి. లక్ష్మినారాయణ, నాగరాజు, భాస్కర్‌రెడ్డి, నంజిరెడ్డి, శివప్ప, అన్సర్, వెంకటరెడ్డి, సుమియా భాను, కె. నాగరాజు రెడ్డి, రహమ్‌తుల్లా, త్రివేణి, కె. అంజినప్ప, లోక్‌నాథ్‌రెడ్డి, బి. మూర్తి, గోపాల్, అనిల్‌కుమార్, సౌమ్య, శివారెడ్డి, రుద్రప్ప, నరసింహులు, నాగిరెడ్డి, రామాంజి, విజయ్‌కుమార్, రామకృష్ణారెడ్డి, అపర్ణ, ఈడిగ శ్రీనివాసులు, కుమార్, ముత్తుజా, చాంద్‌బాషా, ముజాహిద్, షాహిబ్ లను నియమించారు.

పెనుకొండ నియోజకవర్గ మండల కమిటీల నియామకం

పెనుకొండ రూరల్: వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పెనుకొండ నియోజకవర్గ మండల కమిటీలను నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు అందాయి.

పెనుకొండ మండల కమిటీ ఇదే..

పెనుకొండ మండల ఉపాధ్యక్షులుగా ఎం.నారాయణ స్వామి, జే చెన్నకేశవులు, జనరల్ సెక్రటరీలుగా తలారి మోహన్, ప్రభాకర్ రెడ్డి, కురుబ మల్లికార్జున, బోయ శంకర్, మల్లికార్జున, సెక్రటరీలుగా బి. శ్రీనివాసులు, చెన్నకేశవ, బోయ మారుతి, కురుబ ఆంజనేయులు, సుధాకర్ నాయక్, మాదిగ నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, నారాయణ యాదవ్, బెస్త శ్రీనివాసులు, కొండంపల్లి గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా అన్వర్ బాషా, బషీర్, అంజనరెడ్డి, వెంకటేష్, చిన్న అంజి, అశ్వర్థరెడ్డిని నియమించారు.

నగర పంచాయతీ కమిటీ

నగర పంచాయతీ ఉపాధ్యక్షులుగా కొండల రాయుడు, ఎస్.రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా వెంకటేష్ నాయక్, జి.ఆంజనేయులు యాదవ్, పూజారి గంగన్న, షెక్షావలి, అన్సార్, జాయింట్ సెక్రటరీలుగా సిరాజ్, యాసిన్, నరసింహమూర్తి, జి.మురళీకృష్ణ, ఆర్ఎస్ అమర్‌నాథ్‌రెడ్డి, బాలమురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఆర్ .లలిత్‌కుమార్. టి.గోవిందప్ప, దేవుడు, ఏ ఆనంద్, షెక్షా, బి.చంద్ర శేఖర్‌రెడ్డి, జి. చెన్నకేశవరెడ్డి, వజ్రా వెంకటేష్, ఎస్.బాబా ఫకృద్దీన్, రంగా రెడ్డి, గంగా కుమార్ రెడ్డి, బాల మురళి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వై. సుశీలమ్మ, వరలక్ష్మి, షామీర్, ఇస్మాయిల్, శంకర్ యాదవ్‌ను నియమించారు.

సోమందేపల్లి మండల కమిటీ

సోమందేపల్లి మండల ఉపాధ్యక్షులుగా ఆదినారాయణ రెడ్డి, ట్రాక్టర్ శ్రీరాములు, జనరల్ సెక్రటరీలుగా పి.గంగప్ప, పోలేపల్లి హనుమంతు, సీఆర్ సూర్యప్రతాప్ రెడ్డి,కే మురళీకృష్ణ, ఉప్పర పరంధామ, సెక్రటరీలుగా కె.అంజి (సాయిరాం), గోవింద రెడ్డి, ఎం. ఆదిమూర్తి, డి.వెంకట నారాయణ రెడ్డి, దేవాంగం శివ ప్రసాద్, సద్ర హరిష్,వి. అంజి, నరసింహ మూర్తి, రఘునాథ్ రెడ్డి, మహేష్ రెడ్డి, బోయ మురళీ, కె.రమేష్, పి.అయూబ్, జాయింట్ సెక్రటరీలు కురుబ కిష్టప్ప, జిలాన్ ఖాన్‌ను నియమించారు.

పరిగి మండల కమిటీ

పరిగి మండల ఉపాధ్యక్షులుగా కురుబ బాలాజీ, ఎం. సింగారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా కురుబ అంజినప్ప, చిక్కె గౌడ, కె.రామచంద్ర, ఎన్. సూర్యనారాయణ, ఎద్దుల నారాయణ రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా సి. శివ బాబు రెడ్డి, ఎర్రప్పగారి తిమ్మారెడ్డి, పూల రామనాథ్, వై. మురళీమనోహర్‌రెడ్డి, జి.సి నరసింహారెడ్డి, నారప్పగారి గోవిందరెడ్డి ,ఎగ్జిక్యూట్ మెంబర్లుగా శివలింగప్ప, ఆర్. శ్రీధర్ రెడ్డి,కె. ఆదినారాయణ,కె బాలు, నరసింహారెడ్డి,సి.కె విశ్వనాథ్‌రెడ్డి, లక్ష్మణ యాదవ్, రామాంజి, పి. జయ చంద్రారెడ్డిని నియమించారు.

వైభవంగా గవి రంగనాథస్వామి బ్రహ్మరథోత్సవం



గవిరంగనాథస్వామి రథోత్సవంలో పాల్గొన్న సమన్వయకర్త టీఎన్ దీపిక



వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి, సర్పంచ్ ఉపేంద్రరెడ్డి

హిందూపురం/చిలమత్తూరు: హిందూపురం మండలంలోని చలివెందులలో లక్ష్మీ గవి రంగనాథ స్వామి బ్రహ్మరథోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఉదయం మూలవిరాట్ రంగనాథ స్వామికి పంచామృతాభిషేకాలు విశేష అలంకరణలతో అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం పల్లకీల్లో లక్ష్మీ సమేత రంగనాథ స్వామి ఉత్సవమూర్తులను కొలువుదీర్చి మేళతాళాలతో కొండపై నుంచి కిందకు తీసుకువచ్చి ప్రత్యేకంగా సిద్ధం చేసిన రథంలో కొలువుదీర్చి పూజలు చేసి హారతులిచ్చారు. గోవింద..గోవిందా అంటూ వందలాదిమంది భక్తజన సందోహంలో గ్రామంలో రథోత్సవం చేపట్టారు. గ్రామ వీధుల గుండా సాగిన రథోత్సవం ప్రధాన రహదారి వరకు తీసుకువచ్చి తర్వాత తిరిగీ కొండ వరకు రథాన్ని లాగుతూ భక్తులు ఉత్సవం చేపట్టారు. అనంతరం భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా అన్నదానం చేపట్టారు.కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక రథోత్సవానికి హాజరై మొక్కులు తీర్చుకున్నారు. అలాగే సర్పంచ్ ఉపేంద్ర ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి, పార్టీ నాయకులు హాజరై పూజలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి, పార్టీనాయకులు అజయ్‌రెడ్డి, ఓబుల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వినోద్ , ప్రతాప్‌రెడ్డి, దాదు, కృష్ణప్ప, సోమశేఖర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, రామకృష్ణ, జయరంగప్ప తదితరులు పాల్గొన్నారు.

కుర్లపల్లిలో 'కిశోరి వికాసం'



లేపాక్షి మండలం కుర్లపల్లిలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

లేపాక్షి: లేపాక్షి పంచాయతీ పరిధిలోని కుర్లపల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సమ్మర్ క్యాంపులో భాగంగా కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాపౌట్స్, కిశోరి వికాసం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం, సమ్మర్ క్యాంపులో చేయాల్సిన కార్యక్రమాలను వివరించారు. సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, ఎంఎస్‌కేలు గాయిత్రీ, నాగవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కార్యదర్శిపై డీఎల్‌పీఓ విచారణ



విచారణలో పాల్గొన్న డీఎల్‌పీఓ శివనారాయణరెడ్డి

సోమందేపల్లి: పంచాయతీ కార్యాలయంలో మేజర్ పంచాయతీ గ్రేడ్-3 ఇన్‌చార్జ్ కార్యదర్శి రామాంజనేయులుపై డీఎల్‌పీఓ శివ నారాయణరెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు. స్థానిక బాలాజీ నగర్‌లో మురుగు గుంత సమస్య పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రకాష్ అనే యువకుడు మార్చి నెల19న ఫిర్యాదు చేశాడు. దీంతో క్షేత్రస్థాయిలో విచారణకు వెళ్లిన కార్యదర్శి రామాంజనేయులు ..ప్రకాష్‌అనే యువకుడితోపాటు ఆంజనేయుల అనే ఓ పత్రికా విలేకరిని దుర్భాషలాడాడు. దీంతో వారు డీపీఓకు ఫిర్యాదు చేశారు. దీనిపై మార్చి 28న 'సాక్షి'లో 'దళితుడిపై కార్యదర్శి జులుం ' శీర్షికన ప్రచురితమైంది. దీనిపై సీపీఎం నాయకులు ధర్నా చేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. దీంతో బాధితులతో డీఎల్‌పీఓ విచారించారు. సర్పంచ్ గంగాదేవి, ఈఓఆర్డీ లక్ష్మి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనాభా లెక్కల్లో మాదిగ అని నమోదు చేయండి



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

పావగడ: తాలూకా వ్యాప్తంగా ఈనెల 5 వ తేదీ నుంచి 17 వరకు జరిగే జాతీయ జనాభా లెక్కలను పురస్కరించుకుని తమ కులాన్ని మాదిగ అని నమోదు చేయించాలని స్థానిక దళిత నాయకుడు, విశ్రాంత ప్రిన్సిపాల్ బసవలింగప్ప కోరారు. శుక్రవారం స్థానిక అతిథి గృహంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత 35 ఏళ్ల నుంచి ఏబీసీడీ వర్గీకరణకు పోరాటాలు చేయడంతో గత ఏడాది ఆగస్ట్ ఒకటో తేదీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలకు సంబంధించిందని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. అయితే జస్టిస్ నాగమోహన్‌దాస్ కమిటీ ఏర్పరచినప్పటికి మాల కులస్తులు అడ్డు పడటంతో వర్గీకరణకు ఆటంకం కలుగుతోందని దళిత నాయకుడు కోర్టు నరసప్ప మండిపడ్డారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో స్థానిక దళిత నాయకులు డీజేఎస్ నారాయణప్ప, రమేశ్, సుబ్బరాజు, వి.ఉగ్రప్ప, ఎస్.హనుమంతరాయప్ప, రామాంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న సీడీపీఓ నాగమల్లేశ్వరి

మడకశిర రూరల్: సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మడకశిర ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. మండల పరిధిలోని కేఎస్ తండా అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా, బాల్య వివాహాలపై మెళవాయి అంగన్‌వాడీ సెక్టర్ స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోషణ్ పక్వాడా, బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. గర్భిణులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జంక్ ఫుడ్ తీసుకోవద్దని వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనార్థాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లీలావతి, మాజీ సర్పంచ్ చంద్రప్ప, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజాచార్యుల జయంతి



ఆదిశంకర, రామానుజాచార్యుల చిత్రపటాలను ఊరేగిస్తున్న దృశ్యం



శంకరాచార్యుల ఉత్సవమూర్తి నగరోత్సవం

పావగడ: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆది శంకరాచార్యులు, రామానుజాచార్యుల జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్రాహ్మణ మహా సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఆది శంకరాచార్యులు, రామానుజాచార్యుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేణుగోపాల స్వామి దేవాలయం నుంచి చిత్రపటాలను ఊరేగించారు. కార్యక్రమంలో పలువురు బ్రాహ్మణ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

శంకరాచార్యులకు ప్రత్యేకపూజలు

హిందూపురం: జగద్గురు శంకరాచార్యుల జయంతి మహోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కోటా ఏరియాల్లో శంకర మఠంతో భవానీశంకర సేవా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మహాగణపతి, శారదాదేవి, శంకరాచార్యుల మూర్తులకు విశేష పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకం, యతిపంచక పూజలు చేశారు. సాయంత్రం పూల పల్లకీలో శంకరాచార్యుల ఉత్సవమూర్తిని కొలువుదీర్చి విశేషంగా అలంరించి పూజలు నిర్వహించారు. మేళతాళాలతో పురవీధుల్లో నగరోత్సవం సందర్భంగా ఘనంగా మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం బ్రహ్మణులకు అన్నసంతర్పణ చేపట్టారు. కార్యక్రమంలో భవానీ శంకర సేవాసమితి, శారద మహిళామండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోండి

అమరాపురం/మడకశిర: మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారులు రాఘవయ్య, శ్రీనివాస్ భాస్కర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించిందని.. ఈనెల 19వ తేదీలోపు సచివాలయం, నెట్ సెంటర్లకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..



ప్రభుత్వాస్పత్రిలో చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దీపిక, వేణురెడ్డి

చిలమత్తూరు: విద్యుదాఘాతంతో వైఎస్సార్‌సీపీ నాయకుడు వాల్మీకి లోకేష్ తనయుడు అశ్విన్ ఆరాధ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆ పార్టీ హిందూపురం సమన్వయకర్త టీఎన్ దీపిక, వైఎస్సార్సీపీ నేత వేణురెడ్డి పట్టణంలోని జిల్లా సర్వజనాస్పత్రికి చేరుకుని చిన్నారి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతి చెందిన చిన్నారి తల్లి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటడంతో దీపిక చలించిపోయారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

చిలమత్తూరు: మండలంలోని 44 వ నెంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద బెంగళూరు వైపు నుంచి వేగంగా వచ్చిన కారు ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో లీలావతి అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె రెండు కాళ్లు విరిగినట్టు 108 సిబ్బంది తెలిపారు. ఆమెను హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కోడూరు వైపు నుంచి ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న లీలావతి, ఆమె భర్త లేపాక్షి వైపునకు వెళ్లాల్సి ఉంది. ఈ క్రమంలో చెక్‌పోస్ట్ వద్ద హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద మలుపు తీసుకుంటుండగా బెంగళూరు వైపు నుండి వేగంగా కారు రావడంతో ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

పావగడ: తాలూకాలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి వెంకటేశ్ శుక్రవారం భూమి పూజలు చేశారు. తొలుత తాలూకాలోని ఆర్లహళ్లి గ్రామంలో రూ.2.20 కోట్ల నిధులతో నిర్మించనున్న పావగడ-దేవలకెరె ప్రధాన రోడ్డుకు భూమిపూజ చేశారు. అనంతరం కన్నమేడి గ్రామ పంచాయతీకి చెందిన ఆలమరద హట్టి గ్రామంలో చిత్రలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సముదాయ భవనం నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం కన్నమేడి గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే కిలార్లహళ్లి గ్రామం గేటు వద్ద రూ.1.61 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కలార్లహళ్లి-కన్నమేడి ప్రధాన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఏ.శంకరరెడ్డి, పీడబ్ల్యూడీ ఏఈఈ అనిల్ కుమార్, జెడ్పీ ఏఈఈ సురేశ్ తదితర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పట్టివేత

అగళి: మండల పరిధిలోని ఇరిగేపల్లి సమీపంలో ఉన్న సువర్ణముఖీ వంక నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను కర్ణాటక ప్రాంతం కార్పెనహళ్లి సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ బషీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరిగేపల్లికి చెందిన కామరాజు అక్రమంగా ఇసుకను కర్ణాటకకు తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు తెలిపారు. కార్పెహళ్లి గ్రామ సమీపంలో ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్, డ్రైవర్ మారుతిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. సీజ్ చేసిన ట్రాక్టర్‌ను తదుపరి చర్యల నిమిత్తం తహసీల్దార్ సుబ్బరావుకు అప్పగించనున్నట్లు వెల్లడించారు.

ఉపాధి పనుల తనిఖీ

రొళ్ల: జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఏపీడీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బీజీ హళ్లి పంచాయతీ పరిధిలోని జీజీ హట్టి పొలిమేరలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. తొలుత మస్టర్ రోల్‌లో పేర్ల నమోదు, పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు, నీరు నీడతో పాటు వైద్య సదుపాయాలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి ఉన్న చిన్న, సన్న కారు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ ఓబుళప్ప, జేఈ మారేగౌడు, ఎఫ్ఏ క్రిష్ణ పాల్గొన్నారు.

పదిలో మెరిసిన విద్యార్థులు



జాకియా తస్కీన్



గీతా లక్ష్మి



యతీశ్

పావగడ: పట్టణంలోని శారదా విద్యాపీఠంలో చదువుతున్న వీర్లగొంది గ్రామానికి చెందిన మహ్మద్ సనావుల్లా, నసీహ కౌసర్ దంపతుల కుమార్తె జాకియా తస్కీన్ పదో తరగతిలో మెరిసింది. 625 మార్కులకు గాను 620 మార్కులు సాధించి తాలూకా టాపర్‌గా నిలిచింది. అదే విధంగా కోటగుడ్డ సహన పాఠశాల విద్యార్థిని గీతా లక్ష్మి 619 మార్కులు సాధించి ద్వితీయ స్థానం దక్కించుకుంది. అలాగే శారదా విద్యాపీఠం విద్యార్థి యతీశ్ 617 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచాడు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను స్థానిక బీఈఓ ఇంద్రాణమ్మ అభినందించారు. కాగా తాలూకా వ్యాప్తంగా 54.37 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది.